

తొమ్మిదవ రోజు సిద్ధదాత్రి
## అవతారంలో అమ్మవారు





# ప్రభాత సమాచారం
Digital Edition
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
శనివారం | 12 అక్టోబర్ 2024 | 8 పేజీలు




### విజయ దశమి పర్వదిన శుభాకాంక్షలు

పాఠకులకు, ప్రకటన కర్తలకు, వ్యాపార వాణిజ్యవేత్తలకు, రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, ప్రభుత్వ అధికారులకు, విద్యావేత్తలకు, సాహితీవేత్తలకు, కళాకారులకు, జర్నలిస్టులకు, విద్యార్థులకు ప్రతి ఒక్కరికీ విజయ దశమి పర్వదిన శుభాకాంక్షలు.. పర్వదినం సందర్భంగా శనివారం కార్యాలయానికి సెలవు.. కావున సంచిక వెలువడదు. పున: దర్శనం సోమవారం..

- ప్రభాత సమాచారం, యాజమాన్యం

## సొంతింటి కల..
# సాకారమయ్యేలా

- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి కీలక ముందడుగు..
- ఏడుగురు సభ్యులతో కమిటీ
- ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు
- శనివారం వరకు పూర్తిచేయాలని ఆదేశాలు..



*(ఆదిలాబాద్ ప్రత్యేక ప్రతినిధి, ప్రభాత సమాచారం)*

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకానికి సంబంధించిన కీలక ముందడుగు వేసింది అయితే.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం.. పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ క్రమంలోనే.. ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు జీవో జారీ చేస్తూ అధికారులకు కీలక ఉత్తర్వులిచ్చింది. కమిటీలో గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా ఏడుగురు సభ్యులుండగా.. కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి వ్యవహరించనున్నారు. శనివారం నాటికి కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లను ఆదేశించింది. కమిటీల్లో ఉండే సభ్యుల కోసం పేర్లు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను ప్రభుత్వం ఆదేశించింది.

## బిట్ స్కామ్ కేసులో రంగంలోకి ఈడీ

నిర్మల్ జిల్లాలో క్రిప్టో కరెన్సీలో పెట్టుబడుల పేరుతో ఫేక్ యాప్ ద్వారా కోట్లు కొల్ల గొట్టిన బిట్ స్కామ్ కేసులో ఈడీ దర్యాప్తు చేయనుండటం జిల్లాలో సంచలనంగా మారింది. ఇప్పటికే 8మంది టీచర్లను పోలీసులు రిమాండ్‌కు తరలించారు.



## మైసంపేట గ్రామాన్ని అభివృద్ధి చేస్తాం

### ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్

మైసంపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం కడెం మండలంలోని మైసంపేట గ్రామస్తులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.






ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# నిర్మల్ యూబిట్ స్కామ్ కేసులో ఈడీ ఎంటర్



**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాలో క్రిప్టో కరెన్సీలో పెట్టుబడుల పేరుతో ఫేక్ యాప్ ద్వారా కోట్లు కొల్లగొట్టిన యూబిట్ స్కామ్ కేసులో ఈడీ దర్యాప్తు చేయనుండటం జిల్లాలో సంచలనంగా మారింది. ఇప్పటికే ఈ స్కామ్ పై కేసు నమోదు చేసి 8మంది టీచర్లను నిర్మల్ పోలీసులు రిమాండ్ కు తరలించారు. యూబిట్ కాయిన్ చైన్‌దందా స్కామ్ లో మనీలాండరింగ్ అనుమానాలతో ఈడీ దర్యాప్తుకు నిర్ణయించి రిమాండ్ నివేదిక, నిందితుల వివరాలు, బ్యాంకు ఖాతాలను ఇవ్వాలని పోలీసులకు లేఖ రాసింది. నిందితుల వివరాలు అందాక ఈడీ ఈ కేసులో యూసీఐఆర్ నమోదు చేయనుంది. యూబిట్ స్కామ్ కేసులో ఒక్క నిర్మల్ జిల్లాలోనే 50కోట్లు కొల్లగొట్టారని, 1500మంది బాధితులు ఉన్నారని , వారిలో ఎక్కువగా ప్రభుత్వ ఉద్యోగులే ఉన్నారని ఇప్పటికే పోలీసులు గుర్తించారు. లక్షకు 14వేలు ఇస్తామని చెప్పి యాప్ ద్వారా మోసానికి పాల్పడినట్లుగా పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో మరింత మంది ప్రభుత్వ ఉద్యోగుల, జిల్లా ఉన్నతాధికారుల ప్రమేయం ఉన్నట్లుగా పోలీసులు అనుమానిస్తున్నారు.

## నేడు దేవరకోట దేవస్థానం పాలక మండలి ప్రమాణస్వీకారం



**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని పురాతన దేవరకోట దేవస్థానం పాలక మండలిని ఖరారు చేస్తూ రాష్ట్ర దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆర్‌సి నెంబరు ఎఫ్5/12939/2024 ప్రకారం నూతన పాలకమండలిని నియమించారు. చైర్మన్‌గా కొండా శ్రీనివాస్, పాలకమండలి సభ్యులుగా మోత్కూరి దేవేందర్ గౌడ్, గుల్లే రాజన్న, ఆరే చిరంజీవి, చెట్పల్లి సంతోష్, వొద్నం నరేందర్, జాదవ్ అనిత, సీనియర్ అర్చకులు ఎస్. నవీన్ కుమార్‌లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ క్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరిరావుకు నూతన పాలక మండలి కృతజ్ఞతలు తెలిపింది. సాయంత్రం 4గంటలకు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఆ వెంటనే బాధ్యతలను స్వీకరించి విధులు ప్రారంభిస్తారు.

## ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకం
### ఎమ్మెల్యే గడ్డం వివేక్



**మందమర్రి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కార్మికుల పనితీరు, ఉత్పత్తి వ్యయం, కంపెనీ భవిష్యత్తుపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేకానంద అన్నారు. శుక్రవారం కేకే 5 గని పై ఉజ్వల సింగరేణి–ఉద్యోగుల పాత్ర గురించి యాజమాన్యం సింగరేణి వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ఆయన స్థానిక జీఎం దేవేందర్‌లు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, సింగరేణి పరిశ్రమలు సంయుక్తంగా సింగరేణి సంస్థ భవిష్యత్తులో నిర్వహిం చబోయే సంస్కరణల గురించి కార్మికులకు తెలియ జేస్తుందన్నారు. అనంతరం కార్మికులందరికీ సింగరేణి వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనులు, డిపార్ట్ మెంట్లలలో విధులు నిర్వహిస్తున్న ఒప్పంద కార్మికులు, పర్మినెంట్ ఉద్యోగులందరితో సహపంక్తి భోజనాలు నిర్వహిం చడం జరిగిందన్నారు. అనంతరం నూతన గనులు, థర్మల్, సోలార్ విద్యుత్, పవర్ ప్లాంట్, ఇతర వ్యాపార విస్తరణ అంశాలపై ఉద్యోగులకు, పవర్ పాయింట్ ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు, ఏఐటీయూసీ రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ అలీ, సీఎం ఓఏఐ మందమర్రి ఏరియా అధ్యక్షుడు రమేష్, డీజీఎం ఐఈడీ రాజన్న, కేకే గ్రూప్ ఏజెంట్ రాందాస్, కె.కె 5 మేనేజర్ ప్రవీణ్, కేకే –5 గని ఉద్యోగులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను తొలగించండి

**బోథ్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలో కొన్ని రోజులుగా విచ్చలవిడిగా పలు కాలనీలలో బెల్ట్ షాపులను అక్రమంగా నిర్వహిస్తూ మద్యం అమ్మకాలు జోరుగా కొనసాగిస్తున్నారని సామాజిక కార్యకర్త వెంకటేష్ అన్నారు. బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ తహసీల్దార్ సుభాష్, ఎస్సై ప్రవీణ్ కుమార్ లను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. యువత చెడు అలవాటులకు బానిస కాకుండా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## ఎంబీబీఎస్ సీటు సాధించిన విద్యార్థికి సన్మానం



**ఉట్నూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండలం మరప గూడా గ్రామానికి చెందిన పూసం అశోక్ టీఆర్ఆర్ కాలేజీలో ఎంబీబీఎస్ సీటు సాధించారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ విద్యార్థికి శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.విద్యతోనే సమాజంలో గుర్తింపు లభిస్తుందని, ప్రతి ఒక్కరు ఉన్నత చదువులు చదువుకోవాలని అన్నారు. చదువుకు పేదరికం అడ్డు కాకూడదని కసి పట్టుదలతో చదివి అనుకున్న లక్ష్యాన్ని చేదించాలన్నారు.అనంతరం ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా

**పలు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**





**ఇచ్చోడ, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఇస్పూర్ గ్రామంలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పర్యటించి ముందుగా గ్రామంలో గల దుర్గామాతను దర్శించుకొని శ్రీ దుర్గామాత, శ్రీ సేవాలాల్ మహరాజ్ ఆలయాల నిర్మాణానికి రూ.10 లక్షలతో భూమిపూజ చేశారు. అనంతరం గ్రామంలో డ్రైన్ నిర్మాణానికి రూ. 5 లక్షలతో భూమిపూజ చేసి పనులను ప్రారంభించారు. గ్రామస్తులతో ముచ్చటిస్తూ పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యేను గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధిలో ముందుంటాం : ఎమ్మెల్యే వినోద్

**తాండూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
సింగరేణి సంస్థను అభివృద్ధి బాటలో నిలిపేందుకు తమ కుటుంబం నిరంతరం ముందుంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి అన్నారు. శుక్రవారం గోలేటి ఆఫీసర్స్ క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సింగరేణి సీఎండీ, డైరెక్టర్ బలరాం ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా చేపట్టిన ఉజ్వల సింగరేణి ఉద్యోగుల పాత్ర కార్యక్రమం ఉద్యోగుల్లో చైతన్యాన్ని కలిగిస్తుందన్నారు. నష్టాల్లో ఉన్న సింగరేణిని కాపాడిన ఘనత తమ తండ్రిగారైన కాకా వెంకటస్వామి దేనని కొనియాడారు. తమ కుటుంబం సింగరేణి సంస్థ, ఉద్యోగుల పురోగతి కోసం ఎంతో కృషి చేస్తోందన్నారు. ఉద్యోగులకు పెర్బ్ అలవెన్స్ పై ఆదాయపన్ను లేకుండా కేంద్రంతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. బెల్లంపల్లి ఏరియాలో త్వరలో ప్రారంభం కానున్న నూతన గనుల విషయంలో తన పూర్తి సహకారం ఉంటుందన్నారు. ప్రతి ఉద్యోగి సంస్థ నాది అనుకుని పని చేయాలని కోరారు. ఏరియా శ్రీనివాస్ మాట్లాడుతూ మల్టీ డిపార్ట్మెంట్ అధికారులు, కార్మికుల సమన్వయంతో పనిచేసే సింగరేణి అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్నారు. అంతకు ముందు మల్టీ డిపార్ట్మెంటల్ కమిటీ అధికారులతో కలిసి జిఎం శ్రీనివాస్ సింగరేణి సమగ్ర ప్రగతి పై ప్రొజెక్టర్ ద్వారా ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఉద్యోగులతో కలిసి ఎమ్మెల్యే, జిఎం విందు భోజనం చేశారు. కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి తిరుపతి, ఎస్‌ఓటు జిఎం రాజమల్లు, డీజీఎం ఉజ్వల్ కుమార్ బెహరా, ఫైనాన్స్ మేనేజర్ మామిడి రవికుమార్, పర్సనల్ మేనేజర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.




## కుమ్రం భీం విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలి
### ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్



**ఉట్నూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
19న మండలంలోని తాటిగూడ గ్రామంలో అమరజీవి కుమ్రం భీం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జల్, జంగల్,జమీన్ కోసం ఆదివాసుల హక్కులకై నిరంతరం పోరాడిన యోధుడు కుమ్రం భీం అని పేర్కొన్నారు. తాటిగూడ గ్రామంలో కుమ్రం భీం విగ్రహ ఆవిష్కరణ ఉంటుందని, ఆదివాసీ పెద్దలు, అన్ని సంఘాల భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుమ్రం భీం విగ్రహ నిర్వహణ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మహత్యల నుండి యువతను చైతన్యపరచండి

**బోథ్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బోథ్ పట్టణంలో రోజు రోజుకు యువకులు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతూ వారి నిండు జీవితాన్ని సర్వనాశనం చేసుకుంటున్నారని వారి కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని యువత ఆత్మహత్యల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని కోరుతూ సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ స్థానిక తహసిల్దార్ సుభాష్ చంద్రకు, సబ్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ లకు వినతిపత్రం అందించారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నారని వారి జీవితాలకు భరోసా కల్పించి చెడు అలవాట్లకు దూరంగా ఉండేలా అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి చైతన్య పరచాలని కోరారు. యువకులు మత్తు పదార్థాలకు, మద్యానికి బానిసలవుతున్నారని అన్నారు. అందుకు కారణమైన బెల్ట్ షాపులను తొలగించాలని కోరారు. ఆయన వెంట రైతు నాయకుడు మల్లెపూల లింగారెడ్డి ఉన్నారు.



## సంస్కృతి సంప్రదాయాలను
# భావితరాలకు అందించాలి





### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**జన్నారం, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

భారతదేశం భిన్న సంస్కృతులు,సంప్రదాయాలకు నిలయమని, తరతరాలుగా వస్తున్న సంస్కృతి-సంప్రదా యాలను కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం రాత్రి మండల కేంద్రంలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. తరతరాలుగా వస్తున్న ఆచార వ్యవహారాల్లో మార్పులు రాకూడదని, బతుకమ్మ వేడుకలలో డీజే లకు స్వస్తి పలికి పాత విధానాలను అవలంబించాలన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రజలు సైతం సంస్కృతి సంప్రదాయాలను మరిచిపోయి నూతన సంస్కృతి సంప్రదాయాలకు అవలంభించడం సరైనది కాదని, రాబోయే రోజుల్లో సంస్కృతి సంప్రదాయాలు కాలగర్భంలో కలిసిపోతాయని,దీన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. అనంతరం మహిళలతో కలిసి నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.



## ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిలిమ్ పోటీలకు ఆహ్వానం

### జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస రావు



**ఆసిఫాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

పోలీస్ అమరవీరుల దినోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాల నిర్వహణ శాంతి భద్రతలు, సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా పెట్టి, పోరాడి వీరమరణం పొంది న అమర పోలీసుల జ్ఞాపకార్థం అక్టోబర్ 21 నాడు నిర్వహించే 'పోలీస్ ఫ్లాగ్ డే' సందర్భంగా పోలీస్ సంబంధిత అంశం మీద ఫొటోగ్రఫీ, షార్ట్ ఫిలిం తీయడానికి జిల్లాలో ఆసక్తి గల యువత ఔత్సహిక ఫోటోగ్రాఫర్లు ముందుకు రావాలని జిల్లా ఎస్పీ డి వి శ్రీనివాస రావు తెలిపారు. ఇందులో భాగంగా పోలీసుల త్యాగాలు , విధుల్లో కనబరుస్తున్న తెగువ, మూఢనమ్మకాలు ఇతర సామాజిక రుగ్మతలు, అత్యవసర సమయంలో పోలీసుల స్పందన, ప్రకృతి వైపరీత్యాల్లో పోలీసుల సేవ, సైబర్ నేరాలు నివారణ, ఈవ్ టీజింగ్ టీమ్స్, మత్తు పదార్థాలు వాడకం వల్ల అనర్థాలు పైన కనపరచిన వాటిపై తీసిన (3) ఫోటోలు మరియు తక్కువ వీడియో (3 నిమిషాలు) గల షార్ట్ ఫిలిమ్స్ తీసి ఈ నెల 24-10-2024 నాడు సాయంత్రం వరకు మీకు దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్లో కానీ మీ డివిజన్ పరిధిలోని డిఎస్పీ కార్యాలయంలో కానీ అందచేయాలన్నారు. జిల్లా స్థాయిలో సెలెక్ట్ అయిన మూడు షార్ట్ ఫిలింలను స్టేట్ కాంపిటేషన్ గురించి డీజీపీ ఆఫీస్ హైదరాబాదుకు పంపించడం జరుగుతుందన్నారు.

### స్టార్ లైఫ్ లైన్ హాస్పిటల్‌ను
## ప్రారంభించిన ఎమ్మెల్యే పాల్వాయి

**కాగజ్‌నగర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని రాజీవ్ చౌక్ వద్ద శుక్రవారం స్టార్ లైఫ్ లైన్ హాస్పిటల్ ను ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బంది నిత్యం అందుబాటులో ఉంటూ మానవతా దృక్పథంతో వైద్య సేవలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి కొండ తిరుపతి, సౌరబ్ ధాత్రక్, నికొడే అర్జున్ తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వ ఉపాధి పథకాలను అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు.

శుక్రవారం దిలవార్‌పూర్ సిర్గాపూర్ గ్రామంలో ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం కింద రుణం అందించబడిన బ్రాయిలర్ కోళ్ల ఫామ్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాలలో వ్యాపారం చేయాలనుకునే వారికి 35 శాతం వరకు సబ్సిడీ లభిస్తుందని గరిష్టంగా 20 లక్షల రూపాయల సబ్సిడీ పొందవచ్చని అన్నారు. ప్రస్తుతం ప్రారంభించిన కోళ్ల ఫారానికి 20 లక్షల రుణం మంజూరు చేయబడిందని అన్నారు. ఇదే విధంగా అర్హులైన వాళ్లందరూ ప్రధాన మంత్రి ఉపాధి కల్పన పథకానికి దరఖాస్తు చేసుకో వాలని సూచించారు. ఈ



కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రామ్ గోపాల్, జనరల్ మేనేజర్ ఇండస్ట్రీస్ నర్సింహారెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌లో
## ఉత్తమ ప్రతిభ కనబర్చాలి..



**ఆసిఫాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటిసారిగా నిర్వహిస్తున్న టువంటి పోలీస్ డ్యూటీ మీట్లో భాగంగా నిర్వహించిన పలు విభాగాలలో జిల్లా మరియు జోనల్ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్రస్థాయి డ్యూటీ మీట్ కి ఎంపికైన పలు పోలీస్ అధికారులు మరియు సిబ్బందిని గౌరవ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ ఆర్ ప్రభాకర్ రావు అడ్మిన్ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రశంసా పత్రాలు అందజేసి , వారిని రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు, జోన్‌కు మంచి పేరు తీసుకురావాలని అభిలాషించారు. రాష్ట్రస్థాయి డ్యూటీ మీట్ కి జిల్లా నుంచి ఎంపికైన పోలీస్ అధికారులు, సిబ్బంది పరిశోధన, శాస్త్రీయ దర్యాప్తు, ఎం ప్రశాంత్ - ఎస్సై వాంకిడి, రూకియా సుల్తానా -అసిఫాబాద్ పిఎస్ శ్రీనివాస్ కెరమెరి పిఎస్, డాగ్ స్క్వాడ్ మరియు నార్కోటిక్ పదార్థాల తనిఖీ, ఎన్.రోహిత్-డి ఎ ఆర్ హెడ్ క్వార్టర్స్ అసిఫాబాద్ ఫోటోగ్రఫీ. టి.వెంకటస్వామి- డిఅర్ఎ హెడ్ క్వార్టర్స్ అసిఫాబాద్, వీడియోగ్రఫీ. టి.వెంకటస్వామి-డిఎఅర్ హెడ్ క్వార్టర్స్ అసిఫాబాద్ గత నెల 25న జిల్లా స్థాయిలో జరిగిన పోలీస్ డ్యూటీ మీట్లో భాగంగా జిల్లాలోని అధికారులు మరియు సిబ్బంది పలు విభాగాలలో పోటీలు నిర్వహించడం జరిగింది. అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జోనల్ స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఈనెల 4, 5 తేదీలలో రామగుండం కమిషనరేట్లో నిర్వహించిన జోనల్ స్థాయి డ్యూటీ మీట్ లో జిల్లా నుంచి పైన పేర్కొన్న ఆరుగురులు పోలీస్ అధికారులు మరియు సిబ్బంది వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్ కి ఎంపిక కావడం జరిగింది. ఈనెల 14 తారీకు నుంచి 18 వరకు టీజీపీఏ లో నిర్వహించే రాష్ట్రస్థాయి పోలీస్ డ్యూటీ మీట్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తెచ్చుకోవాలని అదేవిధంగా ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి రెండు, మూడవ స్థానాలు పొందిన అభ్యర్థులకు ప్రోత్సాహక బహుమతులు ఉన్నాయని అడిషనల్ ఎస్పీ తెలిపారు.

### కల్లు గీత కార్మికులకు
## కాటమయ్య రక్షా కిట్ల పంపిణీ
### రక్షా కిట్లతో గీత కార్మికులకు ఎంతో ప్రయోజనం



**కాగజ్‌నగర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని గౌడ సంఘం ఆవరణలో శుక్రవారం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాటమయ్య రక్షా కిట్ల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ ముఖ్య అతిథిగా హాజరై బాబు రక్షాకిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గౌడ కులస్తుల కోసం ఈ కిట్లను తయారు చేయించిందని, కల్లుగీత కార్మికులు తప్పకుండా ఈ కిట్లను ధరించిన తర్వాతే తాటి చెట్టు ఎక్కాలని సూచించారు. అలాగే ఏజెన్సీ ప్రాంతాల్లో గౌడ కులస్తులు ఎదుర్కొంటున్న సమస్యల పై అసెంబ్లీలో మాట్లాడుతానని,సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ దండె విఠల్, బీసీ కార్పొరేషన్ ఈడి సజీవన్, ఎక్సైజ్ సీఐ రవి, జిల్లా మోకు దెబ్బ అధ్యక్షులు కొండ్ర మనోహర్ గౌడ్, రామా గౌడ్, శంకర్, నరహరి గౌడ్, సత్యనారాయణ, మురళి, మల్లేష్, కొంగ సత్యనారాయణ, దూసరి శివ గౌడ్, తిరుపతి గౌడ్, రమేష్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత సమాచారం
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమానికి భారీ బందోబస్తు

### ఏర్పాట్లను పరిశీలించిన పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్

**కాసిపేట, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

రామగుండం పోలీస్ కమిషనరేట్ మంచిర్యాల జోన్ కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని కల్వరి చర్చి ఆధ్వర్యంలో 16,17 తేదీలలో 50 రోజుల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో ముఖ్యమైన ప్రజా ప్రతినిధులు, ఇతర రాష్ట్రాలు ప్రాంతాల నుండి భక్తులు, ప్రజలు సుమారు ఒక లక్ష యాభై వేల మంది పైగా పాల్గొననున్న నేపథ్యంలో రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్, మంచిర్యాల డీసీపీ భాస్కర్‌తో కలిసి భద్రత ఏర్పాట్లు, బందోబస్తు ఏర్పాట్లు, హెవీ వెహికల్ పార్కింగ్ స్థలాలు, వివిఐపి వెహికల్ పార్కింగ్ స్థలాలు,భోజన ఏర్పాటు స్థలాలు, సభ వేదికలను సందర్శించి భద్రత పరమైన ఏర్పాట్లను పరిశీలించారు. సుమారు ఒక లక్ష 50 వేల పైగా భక్తులు, ప్రజలు పలు ప్రాంతాల నుండి ప్రార్థనలకు, సభకు వచ్చే వాహనాలకు మరియు ప్రజలకు మరియు సాధారణ వాహన దారులకు ఎటువంటి ట్రాఫిక్, ఇతర సమస్యలు తలెత్తకుండా సజావుగా సాగేలాచూడాలని, వాహనాల పార్కింగ్, సభకు వచ్చే మార్గాలపై అధికారులతో పోలీస్ కమిషనర్ గారు చర్చించి పూర్తిస్థాయిలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లకు అవసరమైన చర్యలపై, పోలీస్ అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా భద్రత చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పెద్దపల్లి అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, బెల్లంపల్లి ఏసీపీ రవి కుమార్, ఎఆర్ ఏసీపీ లు ప్రతాప్, సుందర్ రావు, మందమర్రి సిఐ శశి ధర్ రెడ్డి, ఆర్ఐ వామన మూర్తి, కాసిపేట్ ఎస్ఐ ప్రవీణ్‌లు పాల్గొన్నారు.



## అసైన్డ్ భూములను ఆక్రమిస్తే చర్యలు



**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

అసైన్డ్‌భూములను ఆక్రమిస్తే చర్యలు తప్పవని బెల్లంపల్లి తహసీల్దార్ జ్యోత్స్న శుక్రవారం స్పష్టం చేశారు. బెల్లంపల్లి మండలం లోని ఆకినపల్లి గ్రామ శివారు సర్వే నెంబర్ 3పైకి భూమి ప్రభుత్వానికి చెందినదని ఆక్రమిస్తే శిక్షార్హులని హెచ్చరిస్తూ రెవెన్యూ సిబ్బంది బోర్డును ఏర్పాటు చేశారు. బెల్లంపల్లి మండలం, పట్టణంలో ప్రభుత్వ స్థలాల పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## ఉద్యోగులతోనే సింగరేణి భవిష్యత్తు



**శ్రీరాంపూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

తరతరాల సింగరేణి భవిష్యత్తు ఉద్యోగుల పైనే ఆధారపడి ఉందని, శ్రమతోపాటు రక్షణతో కూడిన ఉత్పత్తిని ఉద్యోగులు సాధిస్తేనే సింగరేణి మనుగడ కలకాలం కొనసాగుతుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి సంజీవరెడ్డి అన్నారు. శుక్రవారం ఆర్కే-6-7, ఎస్ఆర్పి-3, ఏరియాలోని డిస్పెన్సరి, ఎస్ అండ్ పిసి, సిహెచ్పి, సివిల్ డిపార్ట్మెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు"ఉజ్వల సింగరేణి-ఉద్యోగుల పాత్ర"అనే అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉద్యోగులకు సంస్థ స్థితిగతులను గురించి కులంకుషంగా వివరించారు. సంస్థ గురించి పూర్తి అవగాహన ప్రతి కార్మికులు కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం ఫైనాన్స్ మురళీధర్, అధికారుల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర రెడ్డి, ఏటీఎం సివిల్ క్వాలిటీ నవీన్, ఏజెంట్లు గోపాల్ సింగ్, మాలోతు రాముడు, శ్రీధర్, డీజీఎం సిహెచ్పి చంద్రలింగం, డాక్టర్ రమేష్ బాబు, మేనేజర్ ఇ తిరుపతి, సిహెచ్ వెంకట్రావు, ఇన్చార్జి డిజిఎం రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

**బెజ్జూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని ఉమ్మడి ఆదిలాబాద్ ఎమ్మెల్సీ దండేవిటల్ అన్నారు. శుక్రవారం మండలంలోని సోమిని కృష్ణపల్లి గ్రామాల మధ్య కొనసాగుతున్న రోడ్డు మరమ్మతు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమ కోసం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని వివరించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా కోతకు గురైన రోడ్ల మరమ్మత్తుల కోసం రూపాయలు మూడు కోట్లు నిధులు మంజూరు అయ్యాయని త్వరలో పనులు చేపడతామని పేర్కొన్నారు. అనంతరం సోమిని ఆశ్రమ పాఠశాలలో వాలీబాల్ క్రీడలు ముగింపు కార్యక్రమంలో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో టిపిసిసి మెంబర్ అర్షద్ హుస్సేన్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాచకొండ శ్రీ వర్ధన్, మాజీ జడ్పీటీసీ పుష్పలత నాయకులు నాహీర్ అలీ, రేణిగుంట్ల పెంటయ్య, రాజేష్ సురేష్ గౌడ్ సామల రాజన్న ఉన్నారు.



## శ్రీరాంపూర్ ఏరియా వర్క్‌షాప్‌లో దేవీమాతకు పూజలు

**శ్రీరాంపూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

శ్రీరాంపూర్ ప్రాంతంలోని ఏరియా వర్క్ షాప్‌లో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో అన్నదాన కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేశారు. శుక్రవారం వర్క్ షాప్ డీజీఎం బెజ్జవరం రవీందర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి ఏరియా జనరల్ మేనేజర్ సంజీవరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా ఆయన ఆలయ ఆవరణంలో హోమం, పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, అధికారులు మర్యాద పూర్వకంగా శాలువాలతో జీఎంను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ బి చంద్రశేఖర్ రెడ్డి, ఎస్ కే బాజీ సైదా (ఏఐటీయూసీ), యూనియన్ నాయకులు, అధికారులు, వర్క్ షాప్ ఫిట్ సెక్రెటరీ కె సదానందం, ఇంజనీర్లు, ఫోర్ మెన్లు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీ బరిలో రాపాల రాజు

**జన్నారం, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**



పట్టభద్రుల ఎమ్మెల్సీ బరిలో తాను నిలబడుతున్నానని జన్నారం మండల వాసి డాక్టర్ రాపాల రాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తాను మాట్లాడుతూ తనని ఆదరించి ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగులకు అండగా ఉంటానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలుస్తున్న జన్నారం మండలవాసి రాపాలరాజు అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీలో డాక్టరేట్ పట్టాపొందిన విద్యావేత్త, మధ్య తరగతి కుటుంబానికి చెందిన రాపాలరాజు ప్రస్తుతం సూర్య కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ జగిత్యాల ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వర్తిస్తూ రాబోయే ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో వుంటున్నాడు. ఈ సందర్భంగా శుక్రవారం మాట్లాడుతూ రాబోయే పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పట్టభద్రులందరు ఆదరించి గెలిపిస్తే నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నికలలో 2021 కంటే ముందు గ్రాడ్యుయేషన్ పూర్తయిన వారు అర్హులని ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అదేవిధంగా 2021 కంటే గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఓటు హక్కు లేని వారు నవంబర్ 6వ తేదీ వరకుఆన్ లైన్‌లో దరఖాస్తు చేసుకొని ఓటు హక్కు పొందాలని కోరారు.

## కార్మికుల కష్టమే కంపెనీ భవిష్యత్తు

**కాసిపేట, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

కార్మికులు సమన్వయంతో కలిసికట్టుగా కష్టపడి పని చేస్తేనే కంపెనీ భవిష్యత్తు ఉంటుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే వినోద్ పేర్కొన్నారు. శుక్రవారం కాసిపేట గని పై ఉజ్వల సింగరేణి- కార్మికుల పాత్ర అనే అంశంపై ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. కార్మికులు కష్టపడి పని చేస్తేనే కంపెనీ లాభాల్లో నడుస్తుందన్నారు. 1989కు ఇప్పటికీ ఎంతో తేడా ఉందన్నారు. సమన్వయంతో పని చేసినప్పుడే కార్మికులకు కంపెనీకి లాభాలు వస్తాయన్నారు. కార్మికులు కష్టపడి పనిచేసి సంపాదిస్తే ఇన్కమ్ టాక్స్ పేరిట కట్ అవుతుందని, కార్మికులు తెలిపారన్నారు. ఇన్కమ్‌టాక్స్ పడకుండా తనకు తెలిసిన పరిచాయాలతో మాఫీకి ప్రయత్నాలు చేస్తానన్నారు. ఎస్ఓటూ జీఎం రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ అండర్ గ్రౌండ్ గనులలో లాభాలు తక్కువేనని, లాభనష్టాలలో నడవకుండా చూడాల్సిన బాధ్యత కార్మికులు, అధికారులపై ఉందన్నారు. ప్రభుత్వం కంపెనీ లాభాల నుండి కొత్త ప్రాజెక్టుల వైపు ముగ్గు చూస్తుందన్నారు. యూనియన్ నాయకులు, అధికారులు కార్మికులు పాల్గొన్నారు.



## ప్రజాసేవకే అంకితం : కోనప్ప



**బెజ్జూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

తాను ఓడినా గెలిచినా ప్రజాసేవకే అంకితమవుతామని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప అన్నారు. శుక్రవారం సల్లుగుపల్లి- పెంచికలపేట మధ్య కొనసాగుతున్న రోడ్డు శ్రమదాన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జీవితం పూర్తిగా ప్రజల కోసమే వినియోగిస్తానని పేర్కొన్నారు. ప్రజల మధ్య ఉంటూ ప్రజల కష్టాలను పరిష్కారం చేసేలా దృష్టి సారిస్తానని పేర్కొన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పని చేస్తు ప్రజలకు అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో రోడ్డు లేని గ్రామాలకు కార్యకర్తల సహకారంతో అభివృద్ధి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బషారత్ ఖాన్, వెంకన్న, సకారాం, సతీష్, శ్రీనివాస్, ఇస్తారి, హనుమంతు, తిరుపతి, రవీందర్ గౌడ్, లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY
05 | శనివారం । 12 అక్టోబర్ । 2024
https: epaper.prabhathasamacharam.com

## రేషన్ బియ్యం స్వాధీనం..



**ఇచ్చోడ, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఇచ్చోడ మండల కేంద్రంలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని శుక్రవారం రోజున పౌరసరఫరాల శాఖ, పోలీసులు సంయుక్తంగా దాడి చేసి పట్టుకున్నారు. పౌరసరఫరాల శాఖ అధికారులకు అందిన సమాచారం మేరకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద లక్కే కైలాస్ ఎలాంటి అనుమతులు లేకుండా మ్యాక్స్ పికప్ వాహనంలో పిడిఎస్ బియ్యం కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారని సమాచారం అందుకున్న అధికారులు దాడి చేసి పట్టుకున్నారు. పిడిఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి పోలీస్ స్టేషన్‌కు వాహనాన్ని తరలించినట్లు పౌరసరఫరాల శాఖ డిటి రామారావు తెలిపారు. ఈ దాడిలో ఇచ్చోడ ఎస్సై తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.

## 12న దమ్మచక్ర పరివర్తన్ దినోత్సవం

**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
68వ దమ్మచక్ర పరివర్తన్ దినోత్సవాన్ని ఈ నెల 12న ఆదిలాబాద్‌లోని అంబేద్కర్ చౌక్ వద్ద ఘనంగా నిర్వహిస్తున్నామని భారతీయ బౌద్ధమహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రజ్ఞా కుమార్ రత్నజాడే అన్నారు. శుక్రవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో మీడియాకు కార్యక్రమ వివరాలు వెల్లడించారు. ఉదయం 10 గంటలకు అంబేద్కర్ చౌక్ పంచశీల్ ధ్వజరోహన, మాన్ వందన, బుద్ధవందన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.

## ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన ప్రభుత్వం



**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ రూరల్ మండల బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశాన్ని శుక్రవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కనక రమణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో విఫలమైందన్నారు. రైతులకు రైతు భరోసా ఇవ్వాలని, రెండు లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జోగు రామన్న ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమంలో చేపడతామన్నారు.

## గొడవలకు దిగిన 8 మంది అరెస్టు

**మంచిర్యాల, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
సద్దుల బతుకమ్మ పురస్కరించుకొని మంచిర్యాలలోని తిలక్‌నగర్, సప్తగిరి కాలనీ, అశోక్ రోడ్డులో గొడవలకు పాల్పడిన వ్యక్తులను శుక్రవారం అరెస్ట్ చేసినట్లు సీఐ బన్సీలాల్ తెలిపారు. మంచిర్యాల పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ మూడు సంఘటనల్లో బాధ్యులైన ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. పరారీలో ఉన్న మరికొందరిని త్వరలో పట్టుకుంటామని వెల్లడించారు.

# రైతు కుటుంబాలకు ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పించాలి



**బోథ్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండల కేంద్రానికి చెందిన ఆనందపు రవితేజ అనే కౌలు రైతు పుల్ సింగ్ సింగ్ తండాకు చెందిన రాథోడ్ భాస్కర్ అనే ఇరువురు కౌలు రైతులు అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకోగా వారి కుటుంబాలను రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు బొర్రన్న పరామర్శించి వారి వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులను గుర్తించి వారికి ఆర్థిక భరోసాను కల్పించాలని కోరారు. తద్వారా ఆత్మహత్యలు జరగకుండా ఉంటాయని అన్నారు. ఈ కుటుంబాలకు రైతుభీమా తో పాటు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జి. ఓ. 194 ప్రకారంగా ఆరు లక్షల రూపాయల పరిహారం ఇచ్చి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సురేందర్ యాదవ్, రైతులు రఘువంశీ, సురేష్, యువరాజ్ తదితరులున్నారు.

## నేడు డైట్ మైదానంలో విజయదశమి ఉత్సవాలు



**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
సనాతన హిందూ ఉత్సవ సమితి, కెఎస్ఆర్ ఫౌండేషన్ సంయుక్తంగా దసరా ఉత్సవాలను ఈనెల 12న ఆదిలాబాద్‌లోని డైట్ మైదానంలో నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు ప్రమోద్ కుమార్ ఖత్రి తెలిపారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు. సాయంత్రం ఐదు గంటలకు శమీ పూజ, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రారంభమవుతాయని, అనంతరం రావణ దహన కార్యక్రమం ఉంటుందని దసరా ఉత్సవాలను ప్రజలు విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## ఆసుపత్రిలో ఖాళీలను భర్తీ చేయాలి

### బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**ఆసిఫాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
మండలకేంద్రం లోని ప్రభుత్వఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యుల పోస్టులను భర్తీచేసి పేదలకు మెరుగైన వైద్యం అందించాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఆసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా రోగులను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్యులులేక రోగులు ఇతర ప్రాంతా లకు వెళ్తున్నారని, ముఖ్య మంత్రి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, స్థానికఎమ్మెల్యే దృష్టి సారించాలన్నారు. ఆసుపత్రిని ఎవరు పట్టించుకోకపోతే పేదలకు అన్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు అస్లంబీన్ అబ్దుల్లా, షేక్ చాంద్, లలిత ఉన్నారు.

## విజయదశమి సందడి..

**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పట్టణాల్లోనే కాక.. మండల కేంద్రాలు, గ్రామాల్లో సైతం దసరా పండుగ సందడి కనిపిస్తోంది. విజయదశమిని పురస్కరించుకుని శుక్రవారం పండుగ సరుకుల కొనుగోళ్లు, ప్రజల షాపింగ్‌లతో దుకాణాలు కిటకిటలాడాయి. పూలు, పండ్లు, మావిడాకులు, టెంకాయలు, అరటి తదితర సామగ్రి కోనుగోళ్ల నేపథ్యంలో రోడ్లన్నీ కిక్కిరిసిపోయాయి. కాగా శుక్రవారం ఉదయం ఆయుధ పూజ సందర్భంగా వాహనాలు, యంత్రాలతో పాటు వ్యవసాయ పరికరాలకూ పూజలు నిర్వహించారు.

### సూపర్ మార్కెట్‌లో చోరీకి

## పాల్పడిన దొంగల అరెస్ట్



**ఆదిలాబాద్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్‌లోని దస్నాపూర్‌లోని సాగర్ సూపర్ మార్కెట్‌లో ఈ నెల 6న చోరీకి పాల్పడ్డ దొంగను అరెస్టు చేసినట్లు డిఎస్పి జీవన్ రెడ్డి తెలిపారు. సూపర్ మార్కెట్లో గోదాం ఇంచార్జిగా పనిచేస్తున్న చౌహాన్ సుప్రభాత్ ఈ దొంగతనం చేసినట్లు పేర్కొన్నారు. అతని వద్ద మూడు లక్షల 5 వేల రూపాయలను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. కేసును చేదించిన మావల పోలీసులతోపాటు సిసిఎస్ పోలీసులను ఎస్పీ అభినందించినట్లు డీఎస్పీ పేర్కొన్నారు.

## పేకాట రాయుళ్లు అరెస్ట్

**గుడిహత్నూర్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
గుడిహత్నూర్ మండలంలో గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను శుక్రవారం అరెస్టు చేసినట్లు ఎస్సై సయ్యద్ ఇమ్రాన్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని మన్నూరు సబ్‌స్టేషన్ సమీపంలో ఇచ్చోడా, సిరికొండ మండలాలకు చెందిన కొందరు వ్యక్తులు పేకాటడుతున్నారన్న విశ్వసనీయ సమాచారంతో పోలీసులు దాడి చేయగా నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు మిగతా ఆరుగురు పారిపోగా వారికోసం గాలిస్తున్నట్లు పేర్కొన్నారు.

# నాణ్యమైన విద్యే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యా బోధన
### ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు

**దండేపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**
తెలంగాణ విద్యారంగంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఒక మైలురాయని మంచిర్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.. దండేపల్లి మండలం రెబ్బన పల్లి గ్రామంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం కోసం భూమి పూజ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ కలిసి శుక్రవారంపూజ చేశారు.. ఈ కార్యక్రమంలో, తెలంగాణ రాష్ట్ర గిరిజన కార్పోరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ , లక్షెట్టిపేట మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్ చందు. తహసిల్దార్ సంధ్యారాణి.. ఎంపీడీవో ప్రసాద్.. కాంగ్రెస్ పార్టీ జిల్లా గడ్డం త్రిమూర్తి.. మాజీ ఎంపీపీ గడ్డం శ్రీనివాస్.. మార్కెట్ కమిటీ డైరెక్టర్ కట్కూరి రాజన్న.. సంబంధిత శాఖ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





https: epaper.prabhathasamacharam.com

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక

జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY



# నువ్వు కేక..

బాలీవుడ్ నటి అలియాభట్ పై నటి రష్మిక ప్రశంసల వర్షం కురిపించారు. యాక్టింగ్‌లో అలియా టాలెంట్, కథల ఎంపికను ఆమె మెచ్చుకున్నారు. విభిన్నమైన కథలను తరచూ ప్రేక్షకులకు అందిస్తున్నందుకు ధన్యవాదాలు చెప్పారు. ఈ మేరకు తాజాగా ఇన్‌స్టా స్టోరీస్ వేదికగా పోస్ట్ పెట్టారు. అలియా భట్, వేదాంగ్ నటించిన 'జిగ్రా' చూశా. సినిమా అద్భుతంగా ఉంది. నటీనటులు, చిత్రబృందాన్ని గట్టిగా హత్తుకుని మెచ్చుకోకుండా ఉండలేకపోయా. అలియా.. నువ్వు మాకు దొరకడం ఓ వరం. నీ టాలెంట్‌ని చూసే అవకాశం మాకు ఇచ్చినందుకు థాంక్యూ. వేదాంగ్ నువ్వు మరెన్నో చిత్రాలు నటిస్తే చూడాలనుకుంటున్నా. రాహుల్.. నువ్వు నన్నెంతో సర్‌ప్రైజ్ చేశావు. నీకు, 'జిగ్రా'లో నువ్వు పోషించిన మత్తు పాత్రకు చాలా వ్యత్యాసం ఉంది. వాసన్ బాలా.. మేకింగ్ చాలా బాగుంది. తమ్ముడు కోసం అక్క చేసే పోరాటం నేపథ్యంలో ఇది సిద్ధమైంది. శుక్రవారం ఈ సినిమా ప్రేక్షకుల ముందుకువచ్చింది. సినీ తారల కోసం ముంబయిలో 'జిగ్రా' స్పెషల్ షో వేశారు. దీనికి రష్మిక హాజరైన విషయం తెలిసిందే. ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్ పతాకంపై రానా తెలుగులో ఈ చిత్రాన్ని విడుదల చేశారు.









# కనిపించని కొత్తదనం

## రొటీన్ కథల నుంచి బయటపడని శ్రీనువైట్ల

నటుడు గోపీచంద్.. దర్శకుడు శ్రీను వైట్ల ఇద్దరూ కొన్నాళ్లుగా వరుస పరాజయాలతో సతమతమవుతున్న క్రమంలో... ఇప్పుడీ ఇద్దరూ కలిసి విజయమే లక్ష్యంగా 'విశ్వం'తో విజయదశమి బరిలో నిలిచారు. ఇది వీళ్ల కాంబోలో తొలి సినిమా. ఇప్పటికే దీనిపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అసలు కథేంటంటే.. జలాలుద్దీన్ ఖురేషి (జిషు సేన్) కరుడుగట్టిన ఐఎస్ఐ టెర్రరిస్ట్. సంజయ్ శర్మ అనే మారుపేరుతో భారత్‌లో నివసిస్తూ.. విద్యా వ్యవస్థ ముసుగులో విద్యార్థుల్ని తీవ్రవాదులుగా తయారు చేస్తుంటాడు. వాళ్ల సాయంతో పెద్ద ఎత్తున మారణహోమం సృష్టించి భారత్‌ను నాశనం చేయాలని ప్రణాళిక రచిస్తుంటాడు. దీనికోసం కేంద్రమంత్రి సీతారామరాజు (సుమన్) సోదరుడైన బాచిరాజు (సునీల్) సాయం తీసుకుంటాడు. కానీ, తన ఉగ్రచర్యల సంగతి సీతారామరాజుకు తెలియడంతో బాచిరాజుతో కలిసి అతన్ని జలాలుద్దీన్ కిరాతకంగా చంపేస్తాడు. ఈ హత్యను దర్శన అనే ఓ చిన్న పాప చూస్తుంది. దీంతో ఆ పాపను కూడా చంపాలని బాచిరాజుతో చెప్పి ఓ పని మీద కశ్మీర్‌కు వెళ్తాడు జలాలుద్దీన్. అయితే బాచిరాజు ముఠా ఆ పాపను చంపబోగా ఆ చిన్నారి కుటుంబానికి గోపిరెడ్డిగా పరిచయమైన విశ్వం (గోపీచంద్) కాపాడతాడు. శ్రీను వైట్ల చిత్రాల్లో కథలు ఓ థీమ్‌లో సాగుతుంటాయి. దేశానికి కొన్ని విద్రోహ శక్తుల నుంచి ముప్పు ఏర్పడటం.. ఆ కుట్రల్ని భగ్నం చేసేందుకు హీరో తన ఐడెంటిటీని దాచి పెట్టి మారుపేరుతో ఓ ఇంటిలో చేరి రహస్యంగా మిషన్‌ను చేపట్టడం.. ఈ క్రమంలో తన తెలివితేటలతో ఆ విద్రోహ శక్తుల్ని తన ట్రాప్‌లో పడేలా చేసి వాళ్ల ఆట కట్టించడం కనిపిస్తుంటుంది. శ్రీను వైట్ల నుంచి వచ్చిన 'దూకుడు', 'బాద్‌షా' చిత్రాలు ఈ కోవకు చెందినవే. ఈ థీమ్ రొటీన్‌గా మారిపోవడంతో శ్రీనుకు వరుస పరాజయాలు ఎదురయ్యాయి. అందుకే ఈసారి తన పంథాను పూర్తిగా మార్చుకుని.. ఈతరం ప్రేక్షకులు కోరుకునే కొత్తదనం నిండిన కథతో 'విశ్వం'ను సిద్ధం చేసినట్లు ప్రచార కార్యక్రమాల్లో చెప్పారు. కానీ, తెరపై సినిమా చూస్తున్నప్పుడు ఆయన ఇంకా తన పాత పంథా నుంచి అసలు బయటకు రాలేదనే అనిపిస్తుంది. ఈ చిత్రాన్ని ఒక్క ముక్కలో చెప్పాలంటే 'దూకుడు'కు గోపీచంద్ వెర్షన్‌లా ఉంటుంది. మహేశ్‌బాబు 'దూకుడు'లో తండ్రి ఎమోషన్‌ను కనిపిస్తే.. ఇందులో ఓ పాప ఎమోషన్ కీలకంగా నిలుస్తుంది. మిగతాదంతా శ్రీను వైట్ల మార్క్ వినోదం.. గోపీచంద్ శైలి యాక్షన్ హంగామాతో రొటీన్‌గానే సాగిపోతుంది. ద్వారకలో జరిగే బాంబు బ్లాస్ట్ ఎపిసోడ్‌తో సినిమా ఆసక్తికరంగా మొదలవుతుంది. ఆ వెంటనే జలాలుద్దీన్ పాత్రను పరిచయం చేసి నేరుగా కథలోకి తీసుకెళ్లిపోయారు దర్శకుడు. కథలో సీరియస్‌నెస్ మిస్సయి పోతుంది. ఇక్కడి నుంచి శ్రీను వైట్ల మార్క్ వినోదం మొదలవుతుంది. జాలిబాబుగా పృథ్వీ చేసే అల్లరి.. మ్యారేజ్ బ్రోకర్‌గా శ్రీనివాస్ కామెడీ ట్రాక్ ప్రేక్షకులకు నవ్వులు పంచుతాయి. ఇక నాయకా నాయికల మధ్య వచ్చే ఇటలీ లవ్‌ట్రాక్ ఎపిసోడ్ బోరింగ్‌గా అనిపిస్తుంది. పాపను చంపేందుకు బాచిరాజు మళ్లీ కుట్ర మొదలు పెట్టినప్పటి నుంచి కథలో సీరియస్‌నెస్ మొదలవుతుంది. ఈ క్రమంలో గోవా నేపథ్యంలో వచ్చే యాక్షన్ సీక్వెన్స్‌తో విరామమిచ్చిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. గోపీచంద్ ఎప్పటిలాగే తనకు అలవాటైన యాక్షన్ పాత్రలో చక్కగా ఒదిగిపోయారు. యాక్షన్, కామెడీ సీక్వెన్స్‌లలో తనదైన శైలిలో చెలరేగి పోయారు. కావ్య థాపర్ తెరపై తన అందచందాలతో గ్లామర్‌గా కనిపించింది. తన పాత్ర నిడివి కూడా ఎక్కువగా ఉంటుంది. డ్యాన్సుల్లో ప్రతిభ చూపే అవకాశం దొరికింది. కాకపోతే నటన పరంగా ప్రతిభ చూపించుకునే ఛాన్స్ దొరకలేదు. ప్రధాన ప్రతినాయకుడిగా జిషు సేన్ గుప్తా అలవాటైన విలనిజంతో ఆకట్టుకున్నాడు. సునీల్‌ను ఒకటి రెండు సీన్స్ మినహా ఆద్యంతం కామెడీ విలన్‌గానే చూపించారు. ఈ కథకు కీలకమైన దర్శన పాత్రను పోషించిన చిన్నారి చక్కటి నటనతో ఆకట్టుకుంది. నరేశ్, ప్రగతి, వెన్నెల కిషోర్, పృథ్వీ, వీటీవీ గణేశ్, అజయ్ ఘోష్.. ఇలా బోలెడంత మంది కమెడియన్లు కనిపించారు. వీరిలో ప్రతి ఒక్కరూ వాళ్ల పాత్ర పరిధి మేరకు నవ్వించే ప్రయత్నమే చేశారు. కమర్షియల్ డైరెక్టర్‌గా శ్రీను వైట్ల ప్రతిభకు వంక పెట్టాల్సిన పనిలేదు. కాకపోతే తన రొటీన్ కమర్షియల్ ఫార్మాట్ నుంచి బయట పడటం లేదు. రచయిత గోపీమోహన్ కూడా ఒకే థీమ్‌ను పట్టుకుని బండి నడిపిస్తున్నట్లు అనిపిస్తోంది. కథ.. కథనాల్లో కొత్తదనం చూపించలేకపోతున్నారు. చైతన్ భరద్వాజ్ సంగీతం పర్వాలేదనిపిస్తుంది. భీమ్స్ చేసిన 'గుంగురూ గుంగురూ' పాట మాస్ ప్రేక్షకుల్ని అలరిస్తుంది. విజువల్స్ గ్రాండ్‌గా ఉంటాయి. ఇలాంటి రొటీన్ కథను నమ్మి భారీగా ఖర్చు పెట్టిన నిర్మాతల సాహసాన్ని మెచ్చుకోవాలి.






# పట్టాలకు ఎక్కని వేణు మూవీ

## దిల్‌రాజ్ దయతలిస్తేనే ముందుకు

నటుడిగా, కామెడీయన్‌గా మంచి గుర్తింపు పొందిన ఆర్టిస్ట్ వేణు యేల్డండి. జబర్దస్త్ షోతో స్టార్ కామెడీయన్‌గా ఎదిగిన వేణు.. 'బలగం' సినిమా తీసి అందరిని ఆశ్చర్యపరిచాడు. తెలంగాణ మాండలికం, ఎమోషనల్ స్టోరీ నేరేటివ్‌తో తెలుగు రాష్ట్రాల్లోని ప్రజలని కట్టిపడేసాడు. దీంతో ఆయన నెక్ట్స్ సినిమాపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. సినిమా రిలీజై రెండేళ్లవుతున్నా.. ఇంకో ప్రాజెక్ట్ షూట్ ప్రారంభించకపోవడంతో అసలేమైందని చర్చ జరుగుతోంది. కథను ఇప్పటికే ఇద్దరు స్టార్ హీరోలకు నేరేట్ చేసిన వాళ్ళమేన్నారు.. ప్రొడ్యూసర్ దిల్ రాజు ఏమన్నాడంటే.. వేణు యేల్దండి.. తన బలగం సినిమాతో తెలుగు సినీ ఇండస్ట్రీలో సంచలనమే సృష్టించాడు. ఈ సినిమాకి ప్రొడ్యూసర్‌గా వ్యవహరించిన దిల్ రాజే నెక్ట్స్ సినిమాకి కూడా కమిట్మెంట్ ఇచ్చాడు. దీంతో 'ఎల్లమ్మ' కథ ఆధారంగా వేణు ఒక స్క్రిప్ట్ కూడా రెడీ చేసుకున్నాడు. మొదట ఈ స్టోరిని నేచురల్ స్టార్ నాని కి నేరేట్ చేసినట్లు వార్తలొచ్చాయి. అయితే కథ నచ్చకో, డేట్స్ కాళీలేకో నాని ఈ సినిమాని యాక్సెప్ట్ చేయలేదని టాక్ వినపడిరది. బేసిక్‌గా ప్రయోగాత్మక, ఉత్తమ కథాదీరిత సినిమాలు చేసే నాని ఇలా చేశాడేంటని అంతా అనుకున్నారు. దీంతో వేణు ఈ కథను హీరో నితిన్‌కి వినిపించారట. స్టోరీ నచ్చిన నితిన్ ఈ ప్రాజెక్ట్ ఓకే చేశాడని కూడా సినీ వర్గాల్లో టాక్. బేసిక్‌గా దిల్ రాజు ప్రొడక్షన్ అంటే నితిన్ నో చెప్పే ఛాన్సే లేదంటున్నారు. ఇదిలా ఉండగా గురువారం జరిగిన ఓ సినిమా మీటింగ్‌కి డైరెక్టర్ వేణుతో పాటు నిర్మాత దిల్ రాజు కూడా అటెండ్ అయ్యాడు. ఈ నేపథ్యంలో దిల్ రాజు మాట్లాడుతూ.. 'ఏం వేణు ఎల్లమ్మ కథ ఎప్పుడు మొదలు పెడుతున్నావు' అని ప్రశ్నించాడు. దీనికి వేణు స్పందిస్తూ.. మీరెప్పుడంటే అప్పుడే సార్ అన్నారు. ఈ నవంబర్‌లో షూట్ స్టార్ట్ చేద్దామా అన్నారు. దీనికి దిల్ రాజు నవ్వుతూ.. వద్దు ఫిబ్రవరిలో స్టార్ట్ చేద్దాము అంటూ సమాధానమిచ్చారు. దీంతో అనఫీషియల్‌గా ఈ ప్రాజెక్ట్‌కి హీరో సెలెక్ట్ అయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం రాబిన్‌హుడ్, తమ్ముడు సినిమాలతో బిజీగా ఉన్న నితిన్ ఈ ప్రాజెక్ట్ చేయనున్నట్లు టాక్.

ప్రభాత సమాచారం | జిల్లా అనుబంధం | PRABHATHA SAMACHARAM | TELANGANA TELUGU DAILY

https: epaper.prabhathasamacharam.com



# విజయ వేడుక.. దసరా

## నేడు విజయ దశమి

### పలకరించనున్న పాలపిట్ట • పూజలకు సిద్ధమైన ప్రజలు

**ప్రభాత సమాచారం** చెడుమీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమిని జరుపుకుంటారు. మనిషి తనలోని కామ, క్రోద, మధ, మత్సర, మోహ, లోభ, స్వార్ధ, అన్యాయ, అమానవత, అహంకారం అనే పది దుర్గుణాలను ఈ నవరాత్రుల్లో అమ్మవారిని పూజిస్తే దూరమవుతాయనేది నమ్మకం.

**దసరా చరిత్ర..**

విజయదశమి రాముడు రావణుడిపై గెలిచిన సందర్భమే కాకుండా పాండవులు వనవాసం వెళ్తూ జమ్మి చెట్టుపై తమ ఆయుధాలను పెట్టిన రోజు. ఈ సం దర్భంలో రావణ వధ, జమ్మి ఆకుల పూజ చేయడం ఆచారం. జగన్మాత అయిన దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసుడితో 9రాత్రులు యుద్ధం చేసి అతడి ని వధించి విజయాన్ని పొందిన సందర్భంలో 10వ రోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకున్నారు.

**మహిషాసురుడిని వధించిన అమ్మవారు..**

బ్రహ్మదేవుడి వరాలతో గర్వితుడైన మహిషాసురుడు దేవతలతో భీకరమైన యుద్ధం చేసి వారిని ఓడించి ఇంద్ర పదవిని చేపట్టాడు. దేవేంద్రుడు త్రిమూర్తులతో మొ ర పెట్టుకోగా మహిషుడిపై వారిలో రగిలిన క్రోధాగ్ని ప్రకాశవంతమైన తేజంగా మారింది. త్రిమూ ర్తుల తేజము ఒక స్త్రీరూపమై జన్మించింది. శివుని తేజం ముఖముగా, విష్ణు తేజం బాహువులుగా, బ్రహ్మ తేజం పాదములుగా కలిగి మంగళమూర్తిగా అవతరించిన ఆమె పదునేనమిది చేతులను కలిగి ఉంది. దుర్గాదేవికి శివుడు శూలమును, విష్ణువు చక్రమును, ఇంద్రుడు వజ్రాయుధమును, వరుణ దేవుడు పాశము, బ్రహ్మదేవుడు అక్షమాల, కమండలము హిమవంతుడు సింహ మును వాహనంగా ఇచ్చారు. ఇలా సర్వదేవతల ఆయుధములు సమకూర్చుకొని మహిషాసురుని సైన్యంతో తలపడి భీకరమైన యుద్ధాన్ని చేసింది. మహిషాసురుని తరఫున యుద్ధా నికి వచ్చిన ఉదగ్రుడు, మహాహనుడు, అసిలోముడు, బాష్కలుడు, బిడాలుడు మొదలైన వారిని సంహరించిన తరువాత మహిషాసురుడితో తలపడినది.



**శుభాలనిచ్చే పిట్ట..**

దసరా పండుగలో పాలపిట్టకు ఉన్న ప్రాధాన్యం ఎనలేనిది. విజయదశమి రోజు పాలపిట్టను చూస్తే శుభాలు కలుగుతాయని, సర్వత్రా విజయాలు లభిస్తాయని విశ్వాసం. పాండవులు అజ్ఞాతవాసం పూర్తి చేసి తిరిగి వస్తుండగా పాలపిట్ట కనిపించిందని, ఆ రోజు నుంచి వారు ఏది చేసినా విజయం సిద్ధించిందని పెద్దలు చెబుతుంటారు. దేశంలోని అనేక ప్రాంతాల్లో పాలపిట్టను శుభసూచకమైన పక్షిగా పరిగణిస్తారు. ప్రత్యేకించి తెలంగాణ రాష్ట్రంలో భక్తి ప్రపత్తులతో చూస్తారు. తెలంగాణతో పాటు కర్ణాటక, బిహార్, ఒడిశా రాష్ట్ర పక్షి పాలపిట్టే. అంటే ఈ పక్షికి ఉన్న ప్రాధాన్యం ఎంత గొప్పదో తెలుసుకోవచ్చు.



**ఆయుధ పూజ..**

దసరా ఉత్సవాల్లో అతి ముఖ్యమైనది ఆయుధపూజ. విజయదశమికి ముందురోజు వచ్చే మహార్నవమి రోజు ఈ పూజ చేస్తారు. 'ఆయుధ పూజ అనేది చెడుపై మంచి సాధించిన విజయాన్ని, దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించిన వేడుకగా' జరుపుకుంటారు. ఆయుధ పూజను 'అస్త్ర పూజ' అని కూడా అంటారు. ప్రజలు వారు ఉపయోగించే ఉపకరణాలు, ఆయుధాలు, యంత్రాలు మొదలైన వాటిని పూజిస్తారు.



**జమ్మికి ప్రత్యేక పూజలు**

విజయదశమి పర్వదినాన జమ్మి చెట్టును పూజించడం సంప్రదాయంగా వస్తోంది. అయితే దసరా రోజు జమ్మిని ఎందుకు పూజిస్తారనే విషయమై పురాణాల్లో అనేక గాధలు ఉన్నాయి. రుగ్వేదకాలం నుం చే జమ్మి ప్రస్తావన ఉంటుందని పెద్దలు చెబుతుంటా రు. అజ్ఞాతవాసానికి వెళ్లేటప్పుడు పాండవులు వారి ఆయుధాలను, వస్త్రాలను జమ్మిచెట్టు తొర్రలో దాచిపెడతారు. పదమూడేళ్ల అజ్ఞాతవాసం పూర్తి అవగానే ఆయుధాలను, వస్త్రాలను కిందికి దించి శమీ వృక్షాన్ని అపరాజిత దేవి రూపంగా పూజించి ఆశీస్సులు పొం ది కౌరవులపై విజయం సాధించారట. శ్రీ రాముడు కూడా రావణునిపై యుద్ధం చేసి విజయదశమినాడు విజయం సాధించిన శమీ వృక్షాన్ని పూజించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దసరా రోజు సాయంత్రం "శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనీ అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శనం" అనే శ్లోకాన్ని చదువుతూ జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఇలా చేయడం వల్ల అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని, శని దోషాలు పోతాయని ప్రజలు న మ్ముతారు. పూజలు ముగిసిన తరువాత ఇళ్లకు తిరిగి వెళుతూ జమ్మి ఆకులను తీసుకువెళతారు. జమ్మి ఆకులను బంగారం అని చెప్పి ఇంట్లో వాళ్లకు, స్నేహితులకు అందిస్తుంటారు. పెద్దలకు అందజేసి వారి ఆశీస్సులు తీసుకుంటారు.

### మైసంపేట గ్రామాన్ని

# అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా..!

### ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



**కడెం, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

మైసంపేట గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తానని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం కడెం మండలంలోని మైసంపేట గ్రామాన్ని సందర్శించారు. గ్రామస్తులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.మైసంపేట గ్రామంలో పాఠశాల,అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.టైగర్ జోన్ పరిధిలో మైసంపేట గ్రామం రావడంతో గ్రామాన్ని తరిలించడం జరిగిందని,అటవీశాఖ అధికారులు మైసంపేట గ్రామస్తులకు 5 ఎకరాల భూమి త్వరగా మంజూరు అయ్యేలా కృషి చేయాలనీ ఆదేశించారు.ఇప్పటికి గ్రామంలో అన్ని రకాల మౌలిక సౌకర్యాలు కల్పించడం జరిగిందని తెలిపారు.గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.లింగాపూర్ గ్రామంలో దుర్గాదేవికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం సారంగాపూర్ గ్రామంలో పలువురిని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ అధ్యక్షులు సతీష్ రెడ్డి మండల అధ్యక్షులు తుమ్మల మల్లేష్ యాదవ్ మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి మరియు భూషణ్ రాజన్న రమేష్ సత్తన్న మరియు నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





## దుర్గాదేవిని దర్శించుకున్న ఎంపీ నగేష్

**బోథ్, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

దుర్గా నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని దుర్గాదేవిని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గోడం నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. దుర్గా కమిటీ సభ్యులు ఎంపీ ని సాధరంగా ఆహ్వానం పలికి శాలువాతో సత్కరించారు ఆయన వెంట తాంసి జడ్పిటిసి రాజు, సహకార సంఘం చైర్మన్ ప్రశాంత్, రాజేశ్వర్, వెంకటేష్ ఉన్నారు.



ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక
జిల్లా అనుబంధం
PRABHATHA SAMACHARAM
TELANGANA TELUGU DAILY

# తొమ్మిదవ రోజు సిద్ధదాత్రి అవతారంలో అమ్మవారు

## బాసరలో కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు



**బాసర, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర పుణ్య క్షేత్రం లోని చదువుల తల్లి కొలువైన శ్రీ జ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారి సన్నిధిలో నవరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగితున్నాయి. తొమ్మిదవ రోజు శుక్రవారం అమ్మవారు సిద్ధ దాత్రి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి అర్చకులు విశేష సహస్రనామార్చన నిర్వహించి పరమాన్నం నైవేద్యంగా సమర్పించారు. వేకువజామున ఐదు గంటల నుండి అమ్మవార్ల దర్శనానికి భక్తులు పోటెత్తుతున్నారు. పవిత్రమైన గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి నది తీరాన గల శివాలయంలో అభిషేక అర్చన పూజలు చేసి భక్తులు తమ చిన్నారులకు ఆలయంలోని అక్షరాభ్యాస మండపంలో అక్షరాభ్యాస పూజలు జరిపించి ఆలయంలో కొలువుదీరిన అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి సన్నిది లోని నిత్యాఅన్నదన సత్రంలో భక్తులకు అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. నవరాత్రి ఉత్సవాలలో కాల చేప మండపంలో సాంస్కృతి కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించారు.

### చండి సహిత రుద్ర హోమం..

మహర్నవమిని పురస్కరించుకొని యాగ మండపంలో ఆలయ ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ఆధ్వర్యంలో అర్చకులు వేద పండితులు వేద మంత్రోచ్ఛారణతో సకృత్ చండి సహిత రుద్రహెూమ సంకల్పం, గణపతి పూజ, పుణ్యాహవాచనం రక్షాబంధనం, స్థాపిక దేవత పూజలు అగ్నిస్థాపన స్థాపిత దేవత హోమాలు రుద్ర హవనము నిర్వహించరు. ఉదయం 5 గంటల నుండి మహా పూర్ణాహుతి అనంతరం అమ్మవార్లకు మహాభిషేకము నిర్వహించారు.



# సొంతింటి కల.. సాకారమయ్యేలా..!

**- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి కీలక ముందడుగు - ఏడుగురు సభ్యులతో కమిటీ**
**- ఉత్తర్వులు జారీ చేసిన సర్కారు - శనివారం వరకు పూర్తిచేయాలని ప్రభుత్వ ఆదేశాలు**

(ఆదిలాబాద్ ప్రత్యేక ప్రతినిధి, ప్రభాత సమాచారం)

తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ గుడ్ న్యూస్ చెప్పింది. ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ పథకానికి సంబంధించిన కీలక ముందడుగు వేసింది అయితే.. అర్హులకు మాత్రమే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం.. పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ క్రమంలోనే.. ఇందిరమ్మ కమిటీల ఏర్పాటుకు జీవో జారీ చేస్తూ అధికారులకు కీలక ఉత్తర్వులు ఇచ్చింది. కమిటీలో గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా ఏడుగురు సభ్యులుండగా.. కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి వ్యవహరించనున్నారు. శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లను సర్కారు ఆదేశించింది. కమిటీల్లో ఉండే సభ్యుల కోసం పేర్లు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను సర్కారు ఆదేశించింది.

దసరా పండుగ వేళ తెలంగాణ ప్రజలకు రేవంత్ రెడ్డి సర్కార్ సొంతింటి కల తీర్చే వార్త వినిపించింది. నిరుపేదలు ఎప్పుడెప్పు డా అని ఎదు రుచూస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలులో కీలక ముందడుగు పడింది. త్వరలోనే ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ ప్రారంభిస్తామంటూ మంత్రులు చాలా రోజులుగా చెప్తూ వస్తుండగా.. ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. అయితే ఉత్కంఠకు తెరదించుతూ కీలక నిర్ణయం తీసుకుంది ప్రభుత్వం. ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలుకు అవసరమైన విధివిధానాలను ప్రకటించేందుకు రేవంత్ రెడ్డి సర్కార్ సిద్ధమైంది. త్వరలోనే అర్హులను కూడా ఎంపిక చేసి వారికి మంజూరు పత్రాలను ఇవ్వాలని యోచిస్తోంది. అయితే... ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు.. గ్రామాలు, మున్సిపాలిటీల్లో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని భావించిన సర్కారు.. అందుకు సంబంధించిన జీవో జారీ చేసింది. ఈ మేరకు అధికారులకు ఉత్తర్వులు జారీ చేసింది.

### ఏడుగురు సభ్యులతో..

గ్రామ కమిటీలో గ్రామ సర్పంచ్ చైర్మన్‌గా ఏడుగురు సభ్యులుండగా.. కన్వీనర్‌గా పంచాయతీ కార్యదర్శి వ్యవ హరించనున్నారు. ఈ ఏడుగురు సభ్యుల్లో మహిళ సంఘాల నుంచి ఇద్దరు ఉండనుండగా.. ఎస్సీ, బీసీ సభ్యులు ఉండేలా జాగ్రత్త పడాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం సూచించింది. ఇక మున్సిపాలిటీ స్థాయిలోని కమిటీల్లో కౌన్సిలర్, కార్పొరేటర్, చైర్మన్ ఉంటారు. అయితే.. ఈ కమిటీలు అర్హులను ఎంపిక చేసే ప్రక్రియలో స్థానిక అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాయి. లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తాయి. శనివారం నాటికి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కమిటీల్లో ఉండే సభ్యుల కోసం పేర్లు పంపించాలని ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లను సర్కారు ఆదేశించింది. ఎలాంటి పైరవీలకు తావు లేకుండా.. అర్హులైన వారికి మాత్రమే ఇండ్లు అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. అందులో భాగంగానే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేసి.. అర్హులను ఎంపిక చేయనుంది.



విలేకరులు కావలెను

ప్రజాసమస్యలే అజెండాగా అక్షరాలు సంధించే సామర్థ్యం ఉన్న పాత్రికేయులు కావలెను. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో బ్యూరో ఇన్‌చార్జీలు, జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ, డివిజన్ ఇన్‌చార్జీలతో పాటు మండల విలేకర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. ఆసక్తిగల అభ్యర్థులు సంప్రదించండి.

సయ్యద్ కరీం
ప్రధాన సంపాదకులు
ప్రభాత సమాచారం డిజిటల్ మీడియా
9440977660, 9110718194

ప్రభాత సమాచారం
తెలంగాణ తెలుగు దినపత్రిక

# జాతీయ స్థాయి సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు ఎంపిక



**బెల్లంపల్లి, అక్టోబర్ 11 (ప్రభాత సమాచారం)**

జాతీయస్థాయి అండర్- 19 సాఫ్ట్ బేస్ బాల్ పోటీలకు తెలంగాణ రాష్ట్రం నుంచి క్రీడాకారులు శుక్రవారం ఎంపికయ్యారు. ఈ నెల 12 నుంచి 14 వరకు హర్యానాలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొననున్నారు. ఈ ఏడాది ఆగస్టులో బెల్లంపల్లి తిలక్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి ఎంపి క పోటీలు జరగగా సెప్టెంబర్ 7,8,9 తేదీలలో 3రోజుల పాటు శిక్షణ శిబిరం నిర్వహించారు.

